RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

మహాని న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

ఆదివారం 15 నవంబర్ 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 13 | సంచిక : 169 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551



ఢిల్లీలో కాలుష్యం 400 దాటింది

- మోదీ నినాదంపై కాంగ్రెస్ సెటైర్లు!
- 'అబ్ కీ బార్ 400 పార్' ఇప్పుడు ఏక్యూఐ విషయంలో నిజమైంది
- ప్రధాని నినాదాన్ని ఉటంకిస్తూ జైరాం రమేశ్ వ్యంగ్యాస్త్రాలు
- ఢిల్లీ గాలిలో పెరుగుతున్న విషతుల్య కణాలు
- పిల్లలు, వృద్ధుల్లో శ్వాసకోశ సమస్యలపై ఆందోళన



అయ్యప్ప భక్తులకు భారీ ఊరట

- కేవలం 30 రోజుల్లో శబరిమల రోడ్డుకు కొత్త రూపు
- శబరిమల వెళ్లే చలక్కాయం-పంబ రహదారి నిర్మాణం పూర్తి
- రూ. 15 కోట్ల వ్యయంతో 12 మీటర్ల వెడల్పుగా విస్తరణ
- 9 నెలల ప్రాజెక్టును 30 రోజుల్లోనే పూర్తి చేసిన పీడబ్ల్యూడీ

గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత



- గిగ్ కార్మికుల సంక్షేమానికి రాహుల్ భరోసా
- హైదరాబాద్‌లో రేవంత్‌రెడ్డితో కలిసి బైక్ ర్యాలీ..
- గిగ్ వర్కర్స్ సంక్షేమ చట్టం అమలు ప్రకటన
- జయభేరి గ్రౌండ్స్‌లో కార్మికులతో ముఖాముఖి..
- భారత్ సమ్మిట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ అగ్రనేత

హైదరాబాద్

తెలంగాణలో గిగ్ కార్మికుల సంక్షేమానికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ శనివారం హైదరాబాద్‌లో పర్యటించి గిగ్ వర్కర్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన సామాజిక భద్రత, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి - మిగతా 3లో



పదేళ్ల ఆరోగ్యశ్రీ డేటా విశ్లేషిస్తే..

వ్యాధుల మూలాలు తెలుస్తాయి

- ప్రజారోగ్య విధానాల రూపకల్పనకు గణాంకాలు కీలకం
- పీహెచ్ఎఫ్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ సైన్సెస్ మాస్టర్‌ప్లాన్ ఆవిష్కరణ
- క్యాంపస్ నిర్మాణానికి శంకుస్థాపన.. 2028 జూన్ నాటికి పూర్తి చేయాలని ఆదేశం
- రాష్ట్రంలో క్యాన్సర్‌ను నోటిపై చేస్తున్నట్లు వెల్లడి
- ఫార్మా, విద్య, పెట్టుబడుల రంగాల్లో తెలంగాణ అభివృద్ధిపై ప్రస్తావన

ఎన్సీపీ వర్గాల విలీనానికి తెర



- ఎన్డీయేలో చేరికపై ఊహాగానాలకు ఎంపీ స్పష్టత
- అజిత్ పవార్ ఉన్నప్పుడే విలీనంపై చర్చలు జరిగాయని వెల్లడి
- ఆయన మరణం తర్వాత ఎటువంటి సంప్రదింపులూ జరగలేదని స్పష్టం



ఇజ్రాయెల్ అమ్ములపొదిలో 'సూపర్ ఐస్'

- భారీ వార్‌హెడ్‌తో కొత్త క్రూయిజ్ మిస్సైల్!
- రాఫెల్ సంస్థ ఆవిష్కరణ.. 453 కిలోల పేలుడు సామర్థ్యం
- జీపీఎస్ సిగ్నల్స్‌తో సంబంధం లేకుండా లక్ష్య ఛేదన
- విమానాలు, నౌకలు, భూతల వేదికల నుంచి ప్రయోగించేలా రూపకల్పన

హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం



రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలి

- కాంగ్రెస్ హామీలపై కేటీఆర్ ప్రశ్నల వర్షం!
- తెలంగాణ ఖజానా ఖర్చుతో పర్యటనలు..
- ప్రజలకు ఇచ్చిన హామీల సంగతేంటి?
- బీసీలకు రూ.లక్ష కోట్ల కేటాయింపుపై నిలదీత
- 42 శాతం రిజర్వేషన్లు, రెండు లక్షల ఉద్యోగాల హామీ ఏమైందని ప్రశ్న
- ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ డిక్లరేషన్ల అమలుపైనా విమర్శలు
- మూడు బడ్జెట్లపై సమీక్ష జరపాలని హరీశ్‌రావు డిమాండ్



అయోధ్య-జనక్‌పూర్ మధ్య వారాంతపు రైలు

- రైల్వే శాఖ ఆమోదం!
- సీతమ్మ జన్మస్థలం నుంచి శ్రీరాముడి జన్మస్థలానికి రైలు అనుసంధానం
- 604 కిలోమీటర్ల ప్రయాణం.. వారానికి ఒకసారి సర్వీసు
- శనివారం జనక్‌పూర్ నుంచి.. సోమవారం అయోధ్య నుంచి తిరుగు ప్రయాణం

ఐదేళ్ల పాటు ఎల్‌నినో ప్రభావం

ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు భారీ నష్టం!



- 2026-2031 మధ్య 4 ట్రిలియన్ డాలర్ల నష్టం సంభవించే అవకాశం
- ప్రపంచ జీడీపీపై దీర్ఘకాలిక ప్రభావం ఉంటుందని ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ అంచనా
- 2027, 2028లో వృద్ధి రేటుపై ప్రతికూల ప్రభావం
- ఆహార ధరలు 9 శాతం వరకు పెరిగే ప్రమాదం
- పేద, గ్రామీణ కుటుంబాలపై అధిక భారం పడే అవకాశం

ఇంటర్నెట్ డెస్క్:

ఎల్‌నినో ప్రభావం కేవలం వాతావరణానికే పరిమితం కాకుండా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా దీర్ఘకాలిక ప్రభావం చూపే అవకాశముందని ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ అధ్యయనం హెచ్చరించింది. తీవ్రమైన వేడి, కరవు, వరదలు, పంట దిగుబడుల తగ్గుదల, ఆహార ధరల పెరుగుదల కారణంగా రానున్న ఐదేళ్లలో ప్రపంచ దేశాలు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొనే అవకాశం ఉందని పేర్కొంది. 2026 నుంచి 2031 మధ్య ప్రపంచవ్యాప్తంగా సుమారు 4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక నష్టం సంభవించవచ్చని - మిగతా 3లో



భారత్‌కు అదనపు ప్రయోజనం ఉండాలి

- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం తుది దశకు.. త్వరలోనే ఖరారు
- సుంకాలతో సహా చాలా సమస్యలు పరిష్కారం
- మిగిలిన అంశాలపై ఇరు దేశాల మధ్య చర్చలు
- భారత్‌కు అదనపు ప్రయోజనం కలిగించే ఒప్పందమే లక్ష్యం
- చైనా సరిహద్దు పరిస్థితులపైనా విదేశాంగ మంత్రి కీలక వ్యాఖ్యలు

మహాన్ న్యూస్

జాతి జనగణనలో ఓబిసి కులగణన చేపట్టాలని బీసీల చలో ఢిల్లీ పోస్టర్ విడుదల చేసిన బీసీ నాయకులు

.ఈ రోజు నిర్మల్ జిల్లా కేంద్రంలోని గెస్ట్ హౌస్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అనుముల భాస్కర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ అమరవేణి నర్సాగౌడ్, నాయకులు ఈసవేణి మనోజ్ యాదవ్, డా:సుభాష్ రావు, ఆకుల సుదర్శన్, యాటకారి సాయన్న మాట్లాడుతూ బీసీల జనబేరి పేరిట జాతి జనగణనలో ఓబీసీ కులగణన చేపట్టాలని దేశవ్యాప్తంగా బీసీ ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లపై విధించిన 50 శాతం పరిమితిని ఎత్తివేయాలని బీసీలకు జనాభా దామాషా ప్రకారం విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించాలని బిసి జనాభా కుల జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో వాటాలు కల్పించాలని చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది అన్నారు. ఈ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా డిసెంబర్ 14 వ తేదీన ఢిల్లీ లోని రాంలీలా మైదానంలో జరిగే బీసీల జనభేరి సభను విజయవంతం చేయాలని పై నాయకులు పిలుపునిచ్చారు. అలాగే బీసీ ఉద్యమ నేత తీన్మార్ మల్లన్న పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు దాడికి పాల్బడ్డ వారిపైన కఠిన చర్యలు దాడీగా పరిగనించాల్సి వస్తుంది అన్నారు దాడికి భాద్యులను అరెస్ట్ చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చెప్పడతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొంగు గంగాధర్ గౌడ్, ఆకుల నర్సయ్య, సుంచు



వెంకన్న, పాడాల రాజేందర్ గౌడ్, ఆకుల నర్సయ్య, బెజ్జారం అంబదాస్, ముత్యంపేట లక్ష్మీనారాయణ, తిగేల వెంకట్ గౌడ్,రాజుల దేవి శ్రీనివాస్, బాల గంగాధర్, సుంకరి పోతన్న, పలాజీ పండరి తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయులకు పెన్షన్ కోసం అక్షరాయుధాన్నీ సంధించిన అక్షరం తోడు గా తోడుగా నా మద్దతుగా. "దేశంలో పెన్షన్ భరోసా లేని పాత్రికేయుల దుస్థితి"

నియామక నియమ నిబంధనలు లేవు.. జీతాలకు భరోసా లేదు.. పెన్షన్ నాస్తి! ఇదీ దేశంలో పాత్రికేయుల దుస్థితి

మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక చీఫ్ ఎడిటర్ తేదీ 14-11-2026 హైదరాబాద్ తెలంగాణా స్టేట్. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన మీడియా రంగంలో అభద్రతకు అద్దం. ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలతోపాటు ప్రజల గొంతుకగా నిలిచేది పత్రికా రంగం. సమాజంలోని అన్యాయాలను వెలుగులోకి తెచ్చి, అధికార వ్యవస్థలను ప్రశ్నించి, ప్రజలకు సమాచారాన్ని అందించే పాత్రికేయుడు ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తాడు. కానీ అలాంటి పాత్రికేయుడి జీవితమే నేడు భద్రత కరువైన బతుకుగా మారడం విషాదకరం. ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడే జర్నలిస్టులకు తమ వృత్తిపరమైన హక్కులే అందని పరిస్థితి నెలకొంది. నియామకానికి నిర్దిష్ట నిబంధనలు లేవు. ఉద్యోగ భద్రతకు హామీ లేదు. నెలనెలా సకాలంలో జీతాలు అందుతాయన్న నమ్మకం లేదు. పదవీ విరమణ అనంతరం పెన్షన్ భరోసా అంతకన్నా లేదు. దశాబ్దాలపాటు అక్షర యజ్ఞం చేసిన పాత్రికేయుడు చివరి దశలో ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతున్నాడు. ఇది ఒకరిద్దరి సమస్య కాదు.. దేశవ్యాప్తంగా మీడియా రంగంలో పనిచేస్తున్న వేలాదిమంది పాత్రికేయుల జీవన వాస్తవం. చట్టాలు కాగితాలకే.. హక్కులు ఆచరణలో కలికంవేసి చూసినా ఎక్కడా కనబదవు. పాత్రికేయుల జీవితంలో అత్యంత విషాదకరమైన దశ పదవీ విరమణ తర్వాతే మొదలవుతుంది. 30, 40 ఏళ్లపాటు పత్రికా రంగానికి సేవలందించిన వ్యక్తికి వృద్ధాప్యంలో స్థిరమైన ఆదాయం ఉండదు. ఆరోగ్య సమస్యలు, మందుల ఖర్చులు, ఇంటి అద్దెలు, నిత్యావసరాల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో జీవనం భారంగా మారుతుంది. పదవీ విరమణ తర్వాత పెన్షన్ ఏది? ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్, ఇతర సామాజిక భద్రతా పథకాలు ఉన్నట్లుగా పాత్రికేయులందరికీ వర్తించే దేశవ్యాప్త కనీస నెలవారీ పెన్షన్ వ్యవస్థ లేదు. కనీసం 60 ఏళ్లు దాటిన అర్హులైన సీనియర్ పాత్రికేయులకు సేవా కాలాన్ని పరిగణనలోకి తీసుకుని గౌరవప్రదమైన నెలవారీ పెన్షన్ అందించాలి. దేశంలోని కొన్ని రాష్ట్రాలలో ప్రభుత్వాలు ఔదార్యం ప్రదర్శించి పదవీ విరమణ ఏసిన 60 సంవత్సరాలు పైబడిన పాత్రికేయులకు పెషన్ విధానం అమలు చేస్తున్నాయి. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం కేరళలో రు. 13000/-, కర్ణాటకలో రు. 12000/-, గోవాలో రు. 15000/-, మహారాష్ట్రలో రు. 15000/-, తమిళనాడులో రు. 12000/-, మధ్యప్రదేశ్ లో రు. 25000/-, హర్యానా లో రు. 15000/-, రాజస్థాన్ లో రు. 15000/-, ఉత్తర్ ప్రదేశ్ లో రు. 15000/-, త్రిపురలో రు. 16000/-, జమ్ము-కాశ్మీర్ లో రు. 25000/-, బీహార్ లో 15000/- పశ్చిమ బెంగాల్ లో అత్యంత హీనంగా రు. 2000/-, ఒడ్షా లో రు. 6000/-, అస్సాం లో రు. 6000/-, వంతున ఆయా ప్రభుత్వాలు పెన్షన్ చెల్లిస్తున్నాయి. ఇక ఉభయ తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ తెలంగాణ లో పాత్రికేయుల పెన్షన్ పై ధ్యాసే లేదు. సంక్షేమ పథకాలూ నోచుకోలేదు. తెలంగాణ లో పాత్రికెయుల మరణం వల్ల వైధవ్యం ప్రాప్తించిన మహిళలకు కేవలం దయా భిక్ష వేసినట్లు 3000/- మాత్రం కేవలం అయిదేళ్ళ పాటు పెన్షన్ చెల్లిస్తున్నది. జర్నలిస్టు సంఘాలు, ప్రెస్ అకాడెమీ వినతి పత్రాలు సమర్పించి మౌనం పాటించడం మినహా సహచరుల బాగునకు చేస్తున్న కృషి నాస్తి.కానీ ఫ్రీలాన్సర్లు, చిన్న పత్రికల ప్రతినిధులు, గ్రామీణ విలేకరులు, అక్రిడిటేషన్ లేని అనుభవజ్ఞులైన పాత్రికేయులు అర్హతల సమస్యలతో ఈ ప్రయోజనాలకు దూరమవుతున్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జర్నలిస్ట్ వెల్ఫేర్ స్కీమ్ ద్వారా మరణం, తీవ్ర అనారోగ్యం, శాశ్వత వైకల్యం, ప్రమాదాల సందర్భాల్లో ఒకేసారి ఆర్థిక సహాయం అందించే వెసులుబాటు ఉంది. అయితే ఇది అన్ని రాష్ట్రాల్లో స్పష్టంగా అమల్ కావదం లేదు. ఇవన్నీ నెలవారీ పెన్షన్‌కు ప్రత్యామ్నాయం కాదు. సమగ్ర పాత్రికేయ సంక్షేమ విధానం అమలు కావాలి. కొన్ని రాష్ట్రాలు మాత్రం తమ పరిధిలో అర్హులైన సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకాలు అమలు చేస్తున్నాయి. పాత్రికేయుల సంక్షేమం కోసం దేశంలో చట్టాలు, నిబంధనలు 1955లో రూపొందించిన వొర్కింగ్ ఝౌర్నలిస్ట్స్ అంద్ ఓథెర్ ఔవ్స్పెర్ ఏంప్లొయీస్ ఆచ్ట్ ద్వారా పని గంటలు, సెలవులు, వేతనాల నిర్ణయం, గ్రాట్యుటీ, ఇతర సేవా ప్రయోజనాలకు చట్టబద్ధమైన రక్షణ కల్పించారు. వేతన బోర్డుల ఏర్పాటుకు అవకాశం కల్పించారు. అయితే చట్టాల్లో ఉన్న హక్కులు క్షేత్రస్థాయిలో ఎంతమందికి అందుతున్నాయన్నదే అసలు ప్రశ్న. 2025 నవంబరు 21 నుంచి అమల్లోకి వచ్చిన కొత్త కార్మిక చట్టాల నేపథ్యంలో పాత్రికేయుల ప్రత్యేక హక్కుల పరిరక్షణపై కూడా చర్చ మొదలైంది. 2026 ఫిబ్రవరి 5న రాజ్యసభలో ప్రభుత్వం వెల్లడించిన వివరాల ప్రకారం, పాత వర్కింగ్ జర్నలిస్టుల చట్టాలు కొత్త ఆక్యుపేషనల్ సేఫ్టీ, హెల్త్ అండ్ వర్కింగ్ కండిషన్స్ కోడ్‌లో విలీనమయ్యాయి. డిజిటల్ మీడియా పాత్రికేయులనూ నిర్వచనంలో చేర్చారు. అయితే కొత్త నిబంధనలు ఉద్యోగులందరికీ సమర్థంగా అమలవుతున్నాయా అన్నది పరిశీలించాల్సిన అంశం. చిన్న, మధ్యతరహా పత్రికల్లో పనిచేసే విలేకరుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. కొందరికి నియామక పత్రాలే ఉండవు. మరికొందరికి నెలవారీ జీతం బదులు వార్తల సంఖ్యను బట్టి పారితోషికం చెల్లిస్తారు. జిల్లా, మండల స్థాయి విలేకరులు సొంత ఖర్చులతో ప్రయాణాలు చేస్తూ, సమాచారం సేకరిస్తూ, ప్రమాదాలను ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తారు. వారికి ప్రయాణ భత్యం, వైద్య సదుపాయం, ప్రమాద బీమా, భవిష్యనిధి వంటి సౌకర్యాలు చాలాచోట్ల అందుబాటులో ఉండవు. టెలివిజన్ ఛానళ్లు, డిజిటల్ మీడియా సంస్థల్లోనూ ఉద్యోగుల పరిస్థితి భిన్నంగా లేదు. సంస్థల అవసరాలకు అనుగుణంగా నియామకాలు, తొలగింపులు జరుగుతున్నాయి. ఆర్థిక పరిస్థితులు, యాజమాన్య మార్పులు, ప్రకటనల ఆదాయంలో ఒడిదుడుకులు ఉద్యోగుల జీవితాలను ప్రభావితం చేస్తున్నాయి. ఎన్నో



ఏళ్ల అనుభవం ఉన్నవారు సైతం ఒక్కసారిగా ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఫ్రీలాన్స్ జర్నలిస్టులది మరో వ్యథ. స్వతంత్ర పాత్రికేయులు, స్ట్రింగర్లు, ఫ్రీలాన్సర్లు మీడియా వ్యవస్థలో కీలకమైన భాగం. వీరికి శాశ్వత ఉద్యోగుల మాదిరిగా స్థిరమైన ఆదాయం ఉండదు. వార్తలు, కథనాలు, ప్రత్యేక కథనాలు పంపినా వాటికి తగిన పారితోషికం అందుతుందన్న హామీ లేదు. కొన్నిసార్లు నెలల తరబడి బిల్లులు పెండింగ్‌లో ఉంటాయి. గుర్తింపు కార్డు ఉన్నంత మాత్రాన ఉద్యోగ భద్రత, ఆర్థిక భద్రత లభించవు. ఇలాంటి పరిస్థితుల్లో వృత్తి నిబద్ధతతో పనిచేయాలంటే కనీస జీవన భద్రత అవసరం. జర్నలిస్టును కేవలం వార్తలు అందించే సాధనంగా కాకుండా, కుటుంబ బాధ్యతలు కలిగిన ఉద్యోగిగా, సమాజం పట్ల బాధ్యత వహించే వృత్తి నిపుణుడిగా గుర్తించాలి. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే ప్రతి మీడియా సంస్థలో నియామక పత్రాలు, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత తప్పనిసరి చేయాలి. పాత్రికేయులకు సకాలంలో జీతాలు, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, ప్రమాద బీమా వంటి సౌకర్యాలు కల్పించాలి. జర్నలిస్టుల కుటుంబాలకు వైద్య బీమా, ప్రమాద బీమా, అత్యవసర ఆర్థిక సహాయం అందించాలి. ఫ్రీలాన్స్ జర్నలిస్టులు, స్ట్రింగర్లు, గ్రామీణ విలేకరులకు ప్రత్యేక సంక్షేమ పథకాలు రూపొందించాలి. చిన్న పత్రికలు, వార్తా సంస్థలు, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలి అక్షర యోధులకు సామాజిక భద్రత కల్పించాలి పాత్రికేయుడు అధికారంలో ఉండడు. అధికారం కోసం పోటీ పడడు. కానీ అధికారాన్ని ప్రశ్నిస్తాడు. ప్రజల సమస్యలను పాలకుల దృష్టికి తీసుకువెళ్తాడు. అవినీతిని బయటపెడతాడు. ప్రజాస్వామ్య విలువలను కాపాడటానికి నిరంతరం శ్రమిస్తాడు. అలాంటి వృత్తిలో ఉన్నవారి జీవితాలకు కనీస భద్రత కల్పించలేకపోతే అది సమాజం ఆలోచించాల్సిన అంశం. పత్రికా స్వేచ్ఛ గురించి మాట్లాడే పాలకులు, మీడియా సంస్థల యాజమాన్యాలు ముందుగా పాత్రికేయుల జీవన స్వేచ్ఛ, ఆర్థిక భద్రత గురించి ఆలోచించాలి. వార్తలు రాసే చేతులకు వృద్ధాప్యంలో ఆసరా ఉండాలి. ప్రజల హక్కుల కోసం కలం పట్టిన వారికి తమ హక్కుల కోసం వీధుల్లోకి రావాల్సిన దుస్థితి రాకూడదు. పాత్రికేయుల సంక్షేమం దాతృత్వం కాదు.. అది వారి శ్రమకు, సేవకు, వృత్తి నిబద్ధతకు దక్కాల్సిన న్యాయమైన గుర్తింపు. నాలుగో స్తంభం బలంగా నిలవాలంటే దాన్ని మోస్తున్న పాత్రికేయుల జీవితాలకూ పునాది బలంగా ఉండాలి. సీనియర్ జర్నలిస్ట్, వెంకటయోగి రఘురామ్.

కాళేశ్వరం పేరు మార్చే ఆలోచనలో రేవంత్ రెడ్డి

నవంబర్ 14. ఎం.నవీన్ మహన్ న్యూస్ ప్రతినిధి.9966132767. రాజీవ్ గాంధీ, ఇందిరా గాంధీ, కొండా లక్ష్మణ్ బాపూజీ, అందెశ్రీ, ప్రాణహిత-- చేవెళ్ల పేర్లు పరిశీలనలో ఉన్నట్టు మీడియా ద్వారా రేవంత్ రెడ్డి లీకులు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా తామే మేడిగడ్డ రిపేర్ చేస్తామని నిర్మాణ సంస్థలు చెప్పినా, రూ.4 వేల కోట్లు వృథా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రూ.4 వేల కోట్లు ఖర్చు చేసి కాళేశ్వరం, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల అన్ని ప్రాజెక్టుల పేర్లు మార్చి పైశాచికానందం పొందే ప్రయత్నం పేర్లు





మార్చడం, అధికారిక చిహ్నాలు మార్చడం తప్ప రేవంత్ రెడ్డి చేసింది ఏమీ లేదని నిపుణుల విమర్శలు

తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అత్యవసర సేవలు మరియు పౌర రక్షణ సంఘం సంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక





మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ :13 స్థలం: సంగారెడ్డి సంగారెడ్డి: తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అత్యవసర సేవలు మరియు పౌర రక్షణ సంఘం సంగారెడ్డి జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం జిల్లా కేంద్రంలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో సంఘం సభ్యులందరూ ఏకాభిప్రాయంతో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యవర్గ వివరాలను ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా డి. శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎం.డి. అష్ఫాక్ అహ్మద్, ఉపాధ్యక్షులుగా ఎం. రాజ్ కుమార్, జిల్లా కోశాధికారిగా ఎం. సిద్ధయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల ప్రక్రియ అనంతరం రాష్ట్ర తాత్కాలిక అధ్యక్షులు దామోదర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విపత్తుల నిర్వహణ, అత్యవసర పరిస్థితుల్లో సహాయక చర్యలు, ప్రజల ప్రాణాలు మరియు ఆస్తుల రక్షణలో విపత్తు స్పందన, అత్యవసర సేవలు మరియు పౌర రక్షణ సంఘం పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రజలకు తక్షణ సహాయం అందించడంలో సంఘం సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సంగారెడ్డి జిల్లాలో నూతన కార్యవర్గం సమన్వయంతో పనిచేస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని ఆకాంక్షించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు డి. శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.డి. అష్ఫాక్ అహ్మద్ మాట్ల?

చాత గ్రామంలో ఘనంగా బాలల దినోత్సవం, గ్రామసభ...



(మహన్ న్యూస్ తెలుగు దినపత్రిఓక కుబీర్ మండల ప్రతినిధి). తేదీ: 14-11-2026. నిర్మల్ జిల్లా కుబేర్ మండలంలోని చాత గ్రామపంచాయతీ కార్యాలయంలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల హక్కులు, విద్యా ప్రాధాన్యం, ఆరోగ్యం, పౌష్టికాహారం, బాలల సంక్షేమం మరియు ఇతర అంశాలపై చర్చించారు. బాలలకు నాణ్యమైన విద్య అందించాలని, బాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చాత సర్పంచ్ జాజుల దేవేందర్, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సులువుగా కంటి వైద్యం.. ప్రభుత్వ ఉద్యోగులకు న్యూ ఈహెచ్ఎస్ ద్వారా క్యాష్‌లెస్ చికిత్సలు



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :14-11-2026 నిర్మల్ జిల్లా ముథోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. ముథోల్ కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఆరోగ్య బీమా కార్డుదారులకు ముథోల్‌లో మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఉద్యోగుల ఆరోగ్య పథకం (న్యూ ఈహెచ్ఎస్) ద్వారా ముథోల్‌లోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి కేంద్రంలో నగదు రహిత వైద్య సేవలు పొందే అవకాశం కల్పించారు. దీంతో అర్హులైన ప్రభుత్వ ఉద్యోగులు వివిధ రకాల కంటి శస్త్రచికిత్సలను క్యాష్‌లెస్ విధానంలో చేయించుకోవచ్చు. ఇతర బీమా పథకాలకూ అవకాశం... ప్రభుత్వ ఉద్యోగులకే కాకుండా ఇతర ఆరోగ్య బీమా పథకాలు కలిగిన వారికి కూడా ఈ కేంద్రంలో వైద్య సేవలు పొందేందుకు అవకాశం ఉంది. సంబంధిత బీమా పథకాల నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న చికిత్సలు, బీమా సదుపాయాలు, అర్హతలు, విధివిధానాల వివరాలను ఆసుపత్రి సిబ్బందిని సంప్రదించి తెలుసుకోవచ్చు. కంటి ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు... కంటి చూపులో మార్పులు, ఇతర కంటి సమస్యలు ఎదురైనప్పుడు నిర్లక్ష్యం చేయకుండా ముందస్తుగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని నిర్వాహకులు సూచిస్తున్నారు. నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో తగిన పరీక్షలు, చికిత్సలు పొందడం ద్వారా కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ముథోల్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ వైద్య సేవలు ఉపయోగపడనున్నాయి. మరిన్ని వివరాలకు ఆసుపత్రి తెలంగాణ ఇంచార్జ్ సందీప్ రావు, ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి పర్యవేక్షకులు శ్రీకాంత్ రావు ఈ క్రింది ఫోన్ నెంబర్లను 91212 08561, 91212 08564, 99634 78750 సంప్రదించాలని కోరారు.

మహాన్ న్యూస్

సమస్యలు పరిష్కరించకపోతే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతాం

మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ :14
ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి -- ఏఐటీయూసీ నాయకులు అనిల్, మొయిన్ సదాశివపేట: ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న పేషెంట్ కేర్, శానిటేషన్, సెక్యూరిటీ విభాగాల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సదాశివపేట ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట కార్మికులు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ బ్రాంచ్ అధ్యక్షులు అనిల్, మొయిన్ సంయుక్తంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేషెంట్ కేర్, శానిటేషన్, సెక్యూరిటీ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులు ఎన్నో ఏళ్లుగా అహర్నిశలు శ్రమిస్తూ ప్రజలకు, రోగులకు నిరంతరం సేవలు అందిస్తున్నారని తెలిపారు. అయినప్పటికీ వారి శ్రమకు తగిన గుర్తింపు, న్యాయమైన వేతనాలు లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు నిత్యావసర సరుకుల ధరలు, ఇంటి అద్దెలు, విద్య, వైద్యం తదితర ఖర్చులు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ కార్మికుల వేతనాలు మాత్రం పెరగకపోవడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. తక్కువ వేతనాలతో కుటుంబాలను పోషించుకోవడం కార్మికులకు భారంగా మారిందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఈ కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించడం సరైంది కాదని వారు అన్నారు. కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా న్యాయమైన వేతనాలు కల్పించడంతో పాటు, వారి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి కార్మికుల సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తే రాబోయే రోజుల్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు, ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. కార్మికుల హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ నిరంతరం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో రేణుక, పుష్పమ్మ, యాదమ్మ, కిష్టమ్మ, జనార్దన్, వెంకట్, నిఖిల్ తదితర కార్మికులు పాల్గొన్నారు.



నెహ్రూ మొదటి ప్రధానిగా నాడు భూమిలో నాటిన విత్తనాలే మహా వృక్షాలై నేడు దేశ ప్రజలకు నీడను,పండ్లు ఇస్తున్నాయి

మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి నవంబర్: 14 - జగ్గారెడ్డి దేశ నిర్మాణానికి బలమైన పునాదులు వేసిన మహానేత నెహ్రూడ వ్యవసాయం, పరిశ్రమలు, విద్యారంగాల అభివృద్ధికి నెహ్రూ విశేష కృషి నెహ్రూ-- ఇందిరా గాంధీ కుటుంబం నాటిన అభివృద్ధి మొక్కలు నేడు మహావృక్షాలుగా మారాయి దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేసి, ఎన్నికల ప్రక్రియకు పునాదులు వేసిన మహానాయకుడు నెహ్రూ రాజ్యాంగ విలువలను కాపాడుతూ బలహీన వర్గాలకు అండగా నిలిచే పాలన అందించారు శాసన, న్యాయ వ్యవస్థల బలోపేతానికి నెహ్రూ విశేష కృషి చేశారు సోనియాగాంధీకి రెండు సార్లు ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చినా పదవిని స్వీకరించలేదు సంగారెడ్డి, మెదక్ ప్రాంతాల పారిశ్రామిక అభివృద్ధిలో నెహ్రూ-- ఇందిరా గాంధీ కుటుంబం పాత్ర ఎంతో గొప్పది ఓడీఎఫ్, బీఈఎల్, బీడీఎల్ వంటి ప్రతిష్టాత్మక పరిశ్రమలు కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో ఏర్పాటయ్యాయి సింగూరు, మంజీర ప్రాజెక్టుల ద్వారా ఈ ప్రాంత ప్రజలకు తాగునీరు, సాగునీటి సౌకర్యాలు అందాయి నెహ్రూ--గాంధీ కుటుంబం దేశానికి చేసిన త్యాగాలు, బలిదానాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి సంగారెడ్డిలో ఘనంగా జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు స్వాతంత్ర్యం అనంతరం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్న భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించి, దేశ నిర్మాణానికి బలమైన పునాదులు వేసిన మహానాయకుడు తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కొనియాడారు. నెహ్రూ జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని ఐబీ జంక్షన్ వద్ద ఆయన విగ్రహానికి జగ్గారెడ్డి, టీజీఐఐసీ మాజీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. దేశ తొలి ప్రధానిగా నెహ్రూ బాధ్యతలు చేపట్టిన సమయంలో దేశంలో అత్యంత క్లిష్ట పరిస్థితులు నెలకొన్నాయని గుర్తుచేశారు. ప్రజలకు సరిపడా ఆహారం, పరిశ్రమలు, మౌలిక వసతులు లేని పరిస్థితుల్లో దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే దూరదృష్టితో నెహ్రూ ముందుకు సాగారని అన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు ప్రాధాన్యమిస్తూ నాగార్జునసాగర్ వంటి భారీ సాగునీటి ప్రాజెక్టులు, ఐఐటీలు, ప్రతిష్టాత్మక విద్యాసంస్థల ఏర్పాటుకు కృషి చేశారని తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ఎన్నికల ప్రక్రియ, శాసన, న్యాయ వ్యవస్థల పటిష్టతకు నెహ్రూ విశేష కృషి చేశారని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను గౌరవిస్తూ బలహీన వర్గాలకు అండగా నిలిచే పాలన అందించారని కొనియాడారు. నెహ్రూ కుటుంబం దేశానికి చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని జగ్గారెడ్డి అన్నారు. నెహ్రూ అనంతరం ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రులుగా దేశాభివృద్ధికి విశేష కృషి చేశారని గుర్తుచేశారు. సోనియాగాంధీకి ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చినప్పటికీ పదవిని స్వీకరించకుండా త్యాగానికి నిదర్శనంగా నిలిచారని పేర్కొన్నారు. ప్రధానమంత్రి పదవులను అధిరోహించిన కుటుంబమైనప్పటికీ పదవుల కంటే దేశసేవకే అధిక ప్రాధాన్యం ఇచ్చిందని అన్నారు. ముఖ్యంగా సంగారెడ్డి, మెదక్ ప్రాంతాల పారిశ్రామిక అభివృద్ధిలో నెహ్రూ-- గాంధీ కుటుంబం పాత్ర మరువలేనిదని జగ్గారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో ఏర్పాటైన ఓడీఎఫ్, బీఈఎల్, బీడీఎల్ వంటి ప్రతిష్టాత్మక పరిశ్రమలు వేలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించాయని తెలిపారు. సింగూరు, మంజీర ప్రాజెక్టుల ద్వారా ఈ ప్రాంత ప్రజలకు తాగునీరు, సాగునీటి సౌకర్యాలు అందాయని వివరించారు. నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ నాడు నాటిన అభివృద్ధి మొక్కలు నేడు మహావృక్షాలుగా మారాయని, ఆ మహావృక్షాలు ప్రజలకు నీడనిస్తూ ఫలాలను అందిస్తున్నాయని జగ్గారెడ్డి అభివర్ణించారు. ఆనాటి కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన పరిశ్రమలు, ప్రాజెక్టుల ఫలాలను నేటికీ ప్రజలు అనుభవిస్తున్నారని అన్నారు. దేశ నిర్మాణం కోసం నెహ్రూ--గాంధీ కుటుంబం చేసిన సేవలు, త్యాగాలు, బలిదానాలను దేశ ప్రజలు ఎన్నటికీ మరచిపోలేరని పేర్కొన్నారు. దేశానికి బలమైన పునాదులు వేసిన ఆ కుటుంబం సేవలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జగ్గారెడ్డి అన్నారు.



పివిజి రాజు గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

పి వి జి రాజు గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం పూర్తి పేరు పూసపాటి విజయరామ గజపతిరాజు జననము, 1 మే 1924 రోజున జన్మించినాడు మరణము 14 నవంబర్ 1995 రోజున భారతదేశపు పూర్వపు సంస్థానా దిశలలో ఒకరు పార్లమెంటు సభ్యుడు దాత విజయనగరం రాజవంశానికి చెందిన మహారాజా హలత్ నారాయణగజపతి మహారాణి విద్యావతి దంపతులకు పెద్దకొడుకు మీరు విజయనగరం ఫూల్బాగ్ ప్యాలెస్ లో జన్మించినారు విశాఖపట్నంలోని సెయింట్ అలోపియస్ కాన్వెంట్ లోను బెంగళూరులోని సెంట్రల్ కళాశాలలోనూ మద్రాస్ ప్రెసిడెన్షియల్ కళాశాలలోనూ చదువుకున్నాడు అమెరికాలోని పూలంబియా యూనివర్సిటీలో ఉన్నత విద్యను అభ్యసించినాడు వీరు సింహాచలం దేవస్థానం తో సహా ఇంచుమించుగా వంద దేవాలయాలకు వంశపారంపర్యా ధర్మకర్తలు వేరు కోరుకొండ సైనిక్ స్కూల్ స్థాపన కోసం 1961 నుండి 62 లో కేంద్ర ప్రభుత్వానికి కోరుకొండ ప్యాలెస్ తో సహా సుమారు 1000 ఎకరాల స్థలం దానం చేసినాడు దీని మూలంగా మొత్తం దేశంలోని 20 సైనిక్ పాఠశాలలో మొదటిదైన కోరుకొండ సైనిక్ పాఠశాల ఇక్కడ ప్రారంభించబడింది ఇలాంటి పాఠశాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇది ఒక్కటే వీధి తండ్రి జ్ఞాపకార్థం మహారాజా అలక్ నారాయణ సొసైటీ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ మనసార్స్ విద్యాసంస్థలు స్థాపించి ఎంతో మందికి విద్యాదానం చేస్తున్నారు మీరు 1952 నుండి 1956లలో మద్రాస్ ఆంధ్రప్రదేశ్ శాసనసభకు రెండుసార్లు ఎన్నికైనరు మరియు 1960 నుండి 1970 లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసనసభకు ఎన్నికై మంత్రిగా ఎన్నో పదవులు అలంకరించినారు వీరు రెండవ 5వ లోక్ సభకు విశాఖపట్నం నుండి ఆరవ ఏడవ లోక్ సభకు బొబ్బిలి నుండి ఎన్నికైనారు సోషలిస్ట్ డెమోక్రటిక్ పార్టీ ఇండియాకి చైర్మన్గా పని చేసినాడు వీరు అనేక ప్రజా ఉద్యమాలు పాల్గొన్నారు కర్నూలు జిల్లా కరివేన వినం రైతు సత్యాగ్రహం లోనూ గుంటూరు జిల్లా మాచర్ల వద్ద నాగల సాగర్ ప్రాంత రైతు యాత్రలోనూ ఉత్తరప్రదేశ్ బీహార్ రాష్ట్రాలలో సత్యాగ్రహాలకు నాయకత్వం వహించి జైలు శిక్షను అనుభవించినాడు వీరు క్రీడాభిమానులు ఈత గుర్రపు కొండలు మొదలైన బాహ్య క్రీడల యందు అభివృద్ధి కలిగి ఉన్నారు. విల్లింగ్టన్ స్పోర్ట్స్ క్లబ్ ముంబై క్రికెట్ లైవ్ ఆఫ్ ఇండియా ముంబై మద్రాస్ రేస్ క్లబ్ కాస్మోటీ పార్టీ క్లబ్ మద్రాస్ జింఖానా క్లబ్ ఢిల్లీ జింఖానా క్లబ్ ఢిల్లీ గోల్ఫ్ క్లబ్ సికింద్రాబాద్ క్లబ్ మొదలైన వాటిలో సభ్యతము కలిగి క్రీడా రంగానికి సహకారాన్ని అందించినాడు ఆంధ్ర క్రికెట్ సంఘానికి చాలా సంవత్సరాలు అధ్యక్షునిగా పనిచేశాడు బొబ్బిలి లోక్సభ నియోజకవర్గం విశాఖపట్నం లోక్సభ నియోజకవర్గంలో నుండి గెలుపొంది ఘనవిజయం సాధించినాడు. ఈరోజు పూసపాటి విజయరామ గజపతి రాజు గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ సంతాపం ప్రకటిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మన మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోడ్ పంపి సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ అధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996 న్యూఢిల్లీ కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోగ బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితులు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి



1994, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్షా డీలర్స్ అసోసియేషన్ కార్యదర్శి కర్నాటి మనోహర్ హాజరైన అరుదైన ఫోటో హోటల్ రమదా మనోహర్ బేగంపేటలో



1994, సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్షా డీలర్స్ అసోసియేషన్ వారి సమావేశంలో పాల్గొన్న కర్నాటి మనోహర్ చంద్ర ఇంజనీరింగ్ వర్క్స్ డీలర్ మహేశ్వరం మరియు ఇబ్రహింపట్నం డీలర్ జమాల్ భాయ్ సిద్దిపేట డీలర్ సిద్దేశ్వర్ మేము ముగ్గురము పాల్గొని ఆ సమావేశంలో భోజన సమయంలో మా అరుదైన ఫోటోను తీసిన లక్ష్మి ఏజెన్సీస్ రాణిగంజ్ వారు వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కోయంబత్తూర్ నుండి వర్షా కంపెనీ యాజమాన్యం మరియు వారి యొక్క కంపెనీ ఇంజనీర్లు మరియు వారి కంపెనీలో పని చేస్తున్న కార్మికులు పాల్గొన్నారు అలాగే రాణిగంజ్ లోని లక్ష్మి ఏజెన్సీస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీలర్ బొబ్బిలి దామోదర్ రెడ్డి వారితో పాటు వారి సోదరుడు బొబ్బిలి గోవర్ధన్ రెడ్డి మరియు వారి యాజమాన్యం అందరూ పాల్గొనడం జరిగింది మరియు 1994లో ఒక రామరాజ్యం నడిపిస్తున్న అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి స్వర్ణ యుగంలో నేను వర్షా మూట డీలర్ తీసుకోవడం జరిగింది మరియు అన్నగారి మరణ అనంతరం వారి అల్లుడు నారా చంద్రబాబునాయుడు గారు మరియు మా ప్రాంత వాసి బీసీ బిడ్డ గీత బిడ్డ గౌడ బిడ్డ పెద్దలు నా గురువుగారు దేవేందర్ గౌడ్ గారి యొక్క హాయములో స్వర్ణ యుగం నడిచిందని చెప్పడానికి సంతోషిస్తున్నాను మరియు ఎన్టీ రామారావు గారు 1982 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలలలోనే పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనుడు మా అన్న కీర్తిశేషులు నందమూరి తారక రామారావు గారు తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత నా అన్నగారికి దక్కుతుందని చెప్పడానికి నేను 1982లో తెలుగుదేశం పార్టీ క్రియాశీల సభ్యత్వం పొంది మహేశ్వరం మండల తెలుగు యువత అధ్యక్షునిగా విధులు నిర్వహించి అలాగే విద్యా కమిటీ చైర్మన్ గా మరియు జిల్లా విద్యా కమిటీ డైరెక్టర్గా విద్యార్థిని విద్యార్థులకు 24/7 సేవలందించి వారి జీవితాలలో వెలుగులు నింపిన కర్నాటి మరియు ఆ సంవత్సరంలో హాస్టల్ విద్యార్థిని విద్యార్థులను క్రమశిక్షణలో నడిపించిన వ్యక్తిగా అప్పుడు ఏ ఎస్ డబ్ల్యూ ముత్తయ్య అనే వ్యక్తి ఉండినాడు ఆ ముత్తయ్య కూడా చాలా క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అతను ప్రతిరోజు వారి యొక్క జావా మోటర్ సైకిల్ పై రావడం నేను చూడడం జరిగింది అప్పుడు నేను ప్రాథమిక పాఠశాల బాలికల విద్యా కమిటీ చైర్మన్గా మరియు తర్వాత హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్గా విద్యార్థిని విద్యార్థులకు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఎన్నో సేవలు అందించిన వ్యక్తిగా ఒక శక్తిగా దేవేందర్ అన్నగారికి ముఖ్య అనుచరునిగా మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారికి ఒక నమ్మిన బంటుగా సేవలందించిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మరి ఆ 1992 నుండి 1994 1996 సంవత్సరాలలో చదివిన విద్యార్థులు ప్రస్తుతం ఉన్నత విద్యలు చదివి ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఉద్యోగంలో చేరినారని చెప్పడానికి సంతోషిస్తున్నాను కొంతమంది విద్యార్థులు నా వద్దకు వచ్చి కలిసి నా యొక్క ఆశీర్వాదాలు తీసుకున్నారు ఎందుకనగా ఒక ఎస్టీ విద్యార్థి నేను అతనిని గుర్తుపట్టలేదు నా వద్దకు వచ్చి చైర్మన్ గారు అని నా పాదాలకు నమస్కరించి నేను ప్రస్తుతం పోలీస్ డిపార్టుమెంటులో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నానని చెప్పిన మాటలు ఇప్పటికీ నా చెవిలో మారు మ్రోగుతుంది అప్పటి క్రమశిక్షణ అప్పటి ఉపాధ్యాయులు అప్పటి ఉపాధ్యాయినీలు అప్పటి వార్డెన్ ఏ ఎస్ డబ్ల్యూ ముత్తయ్య గారు వారు చాలా క్రమశిక్షణ కలిగిన వ్యక్తిగా ఒక శక్తిగా విద్యార్థిని విద్యార్థులకు క్రమశిక్షణతో వారికి మూడు పూటల భోజనము పెట్టి వారిని ఉన్నత చదువులు చదివించిన అప్పటి వార్డెన్ మరియు ఏఎస్డబ్ల్యూ ముత్తయ్య గారిని ఇప్పటికి కూడా నేను జ్ఞాపకం చేసుకుంటా ఉన్నాను మరియు ఈ యొక్క అరుదైన ఫోటో లభించినందుకు అదృష్టంగా భావిస్తున్నాను నేను అందరి వాడిని నేను కొందరి వాడిని కాదు నేను ప్రజాసేవకుడిని బీసీ ఉద్యమ నాయకుడిని మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడిని సదా మీ సేవలో మీ కర్నాటి, ఆర్యన్ వర్ష లక్ష్మి ఏజెన్సీస్, సికింద్రాబాద్ వారి ఏజెన్సీలో పనిచేస్తున్న, రమేష్ గౌడ్, పరుశురామ్ గౌడ్, ప్రవీణ్ కుమార్ పద్మశాలి, యాదగిరి యాదవ్ వీరందరూ ప్రస్తుతం 2026 లో ఆర్యన్ వర్షా లక్ష్మి ఏజెన్సీస్ సికింద్రాబాద్ రాణిగంజ్ లో పనిచేస్తున్న స్టాఫ్

శ్రీ అయ్యప్ప స్వామి పూజా మహోత్సవంలో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్ గారు.





నవంబర్ 14. ఎం. నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767. పటాన్చెరు పరిధిలో ఖాజు గురుస్వామి గారి ఆధ్వర్యంలో సోమశేఖర్ గారు నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి పూజా మహోత్సవ ఆధ్యాత్మిక కార్యక్రమంలో మాద్రి పృథ్వీరాజ్ గారు పాల్గొని, అయ్యప్ప స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురుస్వాములు, అయ్యప్ప భక్తులతో ఆధ్యాత్మిక వాతావరణంలో కొంత సమయం గడిపారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

మహాన్ న్యూస్

సంగారెడ్డి నియోజకవర్గ సమస్యలపై కలెక్టర్‌కు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వినతి

ఇందిరమ్మ ఇళ్ల నుంచి రైతుల సమస్యల వరకు.. పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చ

రెండు, మూడు రోజుల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ప్రతీక్ జైన్ హామీ

మహాన్ న్యూస్ సంగారెడ్డి ప్రతినిధి నవంబర్ :14

సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలు ప్రజా సమస్యలు, రైతుల ఇబ్బందులు, అభివృద్ధి పనులపై సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, వాటిని తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో జాప్యంపై అభ్యంతరం నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి 823 ఇళ్లను ప్రతిపాదించగా, కేవలం 207 ఇళ్లకు మాత్రమే మంజూరు లభించిందని ఎమ్మెల్యే తెలిపారు. మిగిలిన 616 ఇళ్లను కూడా వెంటనే మంజూరు చేయాలని కోరారు. అదేవిధంగా ఎల్-1 జాబితాలో పేర్లు ఉన్న లబ్ధిదారులకు సైతం ఇళ్ల మంజూరులో ఆలస్యం జరుగుతోందని పేర్కొన్నారు. ఏఐ ఫోటో క్యాప్చరింగ్ పేరుతో ప్రక్రియను జాప్యం చేస్తుండటంతో లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించలేకపోతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు మంజూరు చేసి, నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం కొనసాగించాలని, కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన డబ్బులను రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలని ఎమ్మెల్యే కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ పూర్తయినప్పటికీ, రైస్ మిల్లర్లు లారీ లోడ్లను సకాలంలో తీసుకోవడం లేదని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పీఏసీఎస్‌ల ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినప్పటికీ, రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసి తూకం వేసిన తర్వాత గోదాములకు లేదా రైస్ మిల్లులకు తరలించడంలో సమస్యలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. రైస్ మిల్లులకు ప్రభుత్వం నుంచి టార్గెట్లు కేటాయించలేదనే కారణంతో ధాన్యాన్ని తీసుకోవడం లేదని తెలిపారు. దీంతో కొనుగోలు కేంద్రాలు, గోదాముల్లో ధాన్యం నిల్వ చేయడానికి అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరారు. అకాల వర్షాలు కురిసినప్పుడు ధాన్యం తడవకుండా గన్నీ బ్యాగులు, అవసరమైన రక్షణ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు సరిపడా గోదాం సదుపాయాలు కల్పించాలని కోరారు. పంటలు వేసిన తర్వాత విద్యుత్ అంతరాయం ఏర్పడినపుడు సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి రైతులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నామని మీూా చింత ప్రభాకర్ గుర్తు చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ మార్పుల కారణంగా ఈసారి వరి దిగుబడి కూడా తగ్గిందని, రైతులు పండించిన కొద్దిపాటి ధాన్యాన్ని త్వరగా విక్రయించి తమ వ్యవసాయ పనులు కొనసాగించుకోవాలనుకుంటున్న తరుణంలో కొనుగోళ్లలో ఇబ్బందులు ఎదుర్కోవడం బాధాకరమని తెలిపారు. మామిడిపల్లి ఈద్గా స్థల సమస్య పరిష్కరించాలి మామిడిపల్లి గ్రామంలోని ఈద్గా స్థల సమస్యను కూడా ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కుంట పక్కన ఉన్న స్థలానికి సంబంధించి ఇప్పటికే ఫైల్ ప్రక్రియ పూర్తయిందని, తహసీల్దార్ భౌతికంగా పరిశీలించి సర్వే కూడా నిర్వహించారని తెలిపారు. అయితే ఎన్‌హెచ్ఏఐ అధికారులు మట్టిని రోడ్డు నిర్మాణ పనుల పనుల్లో మట్టిని తరలించడం వల్ల అక్కడ పెద్ద గుంత ఏర్పడిందని, దీంతో ప్రార్థనలు నిర్వహించుకోవడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామ సర్పంచ్, గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరగా, దానికి బదులుగా మరోచోట అనువైన స్థలాన్ని గుర్తించి కేటాయిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. మునిదేవుని పల్లి భూసేకరణలో రైతులకు న్యాయం చేయాలి మునిదేవునిపల్లి గ్రామంలో టీజీఐఐసీ ద్వారా భూసేకరణ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో, భూములు కోల్పోతున్న రైతులకు పూర్తి పరిహారం చెల్లించకముందే ప్రైవేటు వ్యక్తులతో సర్వేలు చేయిస్తూ పనులు ముందుకు తీసుకెళ్తున్నారని ఎమ్మెల్యే అభ్యంతరం వ్యక్తం చేశారు. రైతులందరికీ పూర్తి పరిహారం అందించిన తర్వాతే తదుపరి పనులు చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు. అదేవిధంగా భవిష్యత్తులో గ్రామానికి అవసరమయ్యే కనీస మౌలిక సదుపాయాల కోసం 20 ఎకరాల భూమిని కేటాయించి ఉంచాలని విజ్ఞప్తి చేశారు. ఆరూర్ లో గ్రామ అవసరాలకు భూమి కేటాయించాలి ఆరూర్ గ్రామంలో టీజీఐఐసీ ద్వారా చేపడుతున్న భూసేకరణలో భాగంగా ఆలయాలు, కుంటలు కూడా కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామంలోని కుంటలు భవిష్యత్తులో భూగర్భ జలాల స్థిరత్వానికి ఎంతో ఉపయోగపడతాయని, వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అన్ని భూములను భూసేకరణలో కలిపేసి గ్రామానికి అవసరమైన స్థలాలు లేకుండా చేయడం సరికాదన్నారు. భవిష్యత్తులో గ్రామానికి స్మశానవాటిక ఏర్పాటు చేసుకోవడానికి కూడా స్థలం లేకుండా పోయే ప్రమాదం ఉందని. కాబట్టి ఆలయాలు, కుంటలు, స్మశానవాటికతో పాటు గ్రామానికి అవసరమైన కనీస సదుపాయాల కోసం భూమిని మినహాయించాలని కోరారు. సంగారెడ్డి బైపాస్ రోడ్డు నిర్మాణంలో మ్యాప్ ప్రకారం వెడల్పు ఉండాలి సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డు నిర్మాణానికి సంబంధించి టౌన్ ప్లానింగ్ మ్యాప్ ప్రకారం ఎక్కడైతే 60 అడుగుల వెడల్పు సూచించబడిందో అక్కడ 60 అడుగులు, ఎక్కడైతే 80 అడుగుల వెడల్పు సూచించబడిందో అక్కడ 80 అడుగుల మేర రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా అంచనాల్లో పొందుపరిచిన విధంగా డివైడర్లు, వీధి దీపాలు ఏర్పాటు చేస్తూ రోడ్డు అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్‌ను కోరారు. పోతిరెడ్డిపల్లి స్మశానవాటికకు ఇబ్బందులు లేకుండా చూడాలి సంగారెడ్డి నుంచి మదీనగూడ వరకు నిర్మిస్తున్న ఆరు వరుసల రహదారి పనుల్లో భాగంగా సంగారెడ్డి చౌరస్తా సమీపంలోని పోతిరెడ్డిపల్లి స్మశానవాటికలో సగానికి పైగా స్థలం రోడ్డు నిర్మాణంలో కలిసిపోతుందని ఎమ్మెల్యే తెలిపారు.



దీనివల్ల భవిష్యత్తులో అంత్యక్రియలు నిర్వహించేందుకు ప్రజలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. స్మశానవాటిక వెనుక భాగంలో ఉన్న నాలాపై బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేయడంతో పాటు అదనపు భూమిని సమకూర్చి స్మశానవాటికకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరారు. అవసరమైన నిర్మాణాలను ఎన్‌హెచ్ఏఐ అధికారుల ద్వారానే చేపించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా సంగారెడ్డి చౌరస్తా వద్ద ఎన్‌హెచ్ఏఐ అధికారులతో మాట్లాడి బస్టాండ్ నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. చెర్యాల గ్రామంలో కుల భవనాలకు కేటాయించిన స్థలాన్ని కాపాడాలి చెర్యాల గ్రామ పరిధిలో జిల్లా స్థాయిలో వివిధ కుల సంఘాల భవనాల నిర్మాణానికి స్థలం కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. అయితే ఆ స్థలానికి పక్కనే ఉన్న భూమిని టీజీఐఐసీ పేరుతో తీసుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కుల భవనాల నిర్మాణానికి ఇప్పటికే కేటాయించిన స్థలాన్ని మినహాయించి, ఆ సంఘాలు తమ భవనాలను అభివృద్ధి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. ఇరిగేషన్ కల్వర్టులు, తాగునీటి సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి రైతులకు ఉపయోగపడే విధంగా కొండాపూర్ గ్రామ పరిధిలో ఇరిగేషన్ కాల్వపై కల్వర్టు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా నాగాపూర్ గ్రామానికి సంబంధించిన ఇరిగేషన్ కల్వర్టు నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని వినతిపత్రాలు అందజేశారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని సంగారెడ్డి పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్‌ను కోరారు. అవసరమైన ప్రాంతాల్లో బోర్‌వెల్లు మంజూరు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. రెండు, మూడు రోజుల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రస్తావించిన అన్ని అంశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పందిస్తూ, రెండు మూడు రోజుల్లో సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి సకాలంలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అవసరమైన ప్రాంతాల్లో బోర్‌వెల్ల మంజూరుకు సంబంధించిన ఏర్పాట్లు కూడా వెంటనే చేస్తామని తెలిపారు. ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఎమ్మెల్యేకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి తదితరులు ఉన్నారు.

రామాపతిరామ్ త్రిపాఠి గారి జన్మదినము సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్

రమాపతి రామ్ త్రిపాటి గారి జన్మదిన సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం డాక్టర్ రమాపతి రామ్ త్రిపాఠి గారి జననము 14 నవంబర్ 1950 రోజున భారతదేశానికి చెందిన రాజకీయ నాయకుడు ఆయన 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికలలో డియో డియో లోక్‌సభ నియోజకవర్గ నుండి లోక్ సభ సభ్యుడిగా ఎన్నికయ్యాడు లోక్‌సభ సభ్యుడు పదవీకాలం 23 మే 2019 నుండి, 4 జూన్ 2024 వరకు భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ఉత్తరప్రదేశ్ పదవీకాలం, 3 సెప్టెంబర్ 2017 నుండి 12 మే 2010 వరకు ఉత్తరప్రదేశ్ శాసనమండలి సభ్యుడు పదవీకాలం, 6 మే 2000 నుండి, 5 మే 2012 వరకు వ్యక్తిగత వివరాలు జననము 14 నవంబర్ 1950 ప్రస్తుత వయస్సు 76 సంవత్సరములు ఘోరఖ్పూర్ ఉత్తరప్రదేశ్ భారతదేశం జాతీయతా భారతీయుడు రాజకీయ పార్టీ భారతీయ జనతా పార్టీ జీవిత భాగస్వామి అరుంధతి త్రిపాఠి సంతానం శరత్ త్రిపాఠి తో సహా ఐదుగురు నివాసం ఇండియా కదిలి గోరఖ్పూర్ జిల్లా ఉత్తరప్రదేశ్ రాష్ట్రం భారతదేశ మృతి రాజకీయ నాయకుడు రాజకీయ జీవితం డాక్టర్ రమాపతి రాయ్ త్రిపాఠి రాజకీయ జీవితాన్ని స్టూడెంట్స్ యూనియన్ తో ప్రారంభించి 1969 లో గోరఖ్పూర్ లోని మహాత్మా గాంధీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కళాశాల విద్యార్థి సంఘం జనల సెక్రటరీగా పనిచేసి ఆ తరువాత తదుపరి చదువులను పూర్తి చేయడానికి బీహార్ లోని భగల్పూర్ జిల్లాకు వెళ్లి ఆ సమయంలో ఇంద్ర గాంధీకి వ్యతిరేకంగా 1974లో జరిగిన జేపీ ఉద్యమంలో పాల్గొని 1975లో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో జైలు జీవితం గడిపినాడు ఆయన 1978లో ఘోరఖ్పూర్ జిల్లా భారతీయ జనతా యువమోర్చా బీజేవైఎం అధ్యక్షుడిగా 1984 నుండి 1989 వరకు బిజెపి గోరఖ్పూర్ జిల్లా అధ్యక్షుడిగా 1995 నుండి 2007 వరకు ఉత్తరప్రదేశ్ భారతీయ జనతా పార్టీ జనన సెక్రటరీగా 2007 నుండి 2010 వరకు ఉత్తర ప్రదేశ్ బిజెపి అధ్యక్షుడిగా 2010 నుండి 2012 వరకు మహారాష్ట్ర రాష్ట్రానికి బిజెపి కో ఇన్చార్జిగా 2012 నుండి 2014 వరకు ఝార్ఖండ్ రాష్ట్రానికి బిజెపి ఇన్చార్జిగా వివిధ హోదాల్లో పనిచేసే 2019లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో డియోరియా లోక్‌సభ నియోజకవర్గ నుండి లోక్‌సభ సభ్యుడుగా ఎన్నికయ్యాడు ఈరోజు పరమాపతి రామ్ త్రిపాఠి గారి జన్మదిన సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్

రామపతి రామ్ త్రిపాఠి



లోక్‌సభ పార్లమెంట్ సభ్యుడు

తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీ కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

200 పెన్షన్ దరఖాస్తు దారులకు మరో అవకాశం...



(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక ప్రతినిధి). తేది:14-11-2026. నిర్మల్ జిల్లాలో సాంకేతిక కారణాలతో ఆన్ లైన్ కాని దాదాపు 200 పెన్షన్ దరఖాస్తు దారులకు మరో అవకాశం కల్పించనున్నారు. ఈ మేరకు హైదరాబాద్ లో సెర్ప్ సీ.ఈ.ఓ దివ్య దేవరాజన్ ను నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కూచాడి శ్రీహరిరావు కలిసి వినతిపత్రం అందజేశారు. దీంతో స్పందించిన సీ.ఈ.ఓ అర్హులైన వారి వివరాలు నమోదు చేసి, వచ్చే నెల నుంచి అర్హులైన ప్రతి లబ్దిదారులకు ఫించన్లు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని శ్రీ హరిరావు తెలిపారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ఇందిరమ్మ జీవిత బీమా... జిల్లా కలెక్టర్.



(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక ప్రతినిధి). తేది:14-11-2026. నిర్మల్ జిల్లాలో అర్హులైన ప్రతి కుటుంబం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా కోరారు. 18-59 సంవత్సరాలు గల ప్రధాన సంపాదన పరుడికి రూ.5 లక్షల జీవిత బీమా కల్పించనున్నట్లు తెలిపారు. ఈ నెల 19 న గ్రామాలు, పట్టణ వార్డుల్లో ప్రత్యేక నమోదు శిబిరాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అర్హులైన వారు ఆధార్ కార్డు నామినీ వివరాలతో శిబిరాలకు హాజరై నమోదు చేసుకోవాలని సూచించారు.

ప్రైవేట్ లా కాలేజీల ఫీజుల దోపిడీని అరికట్టాలి

అదనపు ఫీజుల వసూళ్లపై సమగ్ర విచారణ జరిపించాలి..... లా సెట్ కన్వీనర్ పాండురంగారెడ్డి గారిని, ఓయు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్ అడ్మినిస్ట్రేటివ్ కిషన్ గారిని కలిసిన లా విద్యార్థులు..... డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గూగులోతు సూర్య ప్రకాష్, ధనావత్ సాయి కుమార్..... ఉస్మానియా యూనివర్సిటీ నేతలు కరణ్, రత్నశేఖర్ రెడ్డి లతో కలిసి వినతి పత్రం అందజేశారు.... హైదరాబాద



ర్/ఉస్మానియా యూనివర్సిటీ :-14/11/2026 --- శనివారం ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767. రాష్ట్రంలో ప్రైవేట్ లా కాలేజీలలో విద్యార్థుల నుంచి నిబంధనలకు విరుద్ధంగా అదనపు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులపై ఆర్థిక భారం మోపుతున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ లా విద్యార్థులు ణూఖీ× రాష్ట్ర నాయకులు గూగులోతు సూర్య ప్రకాష్, ధనావత్ సాయి కుమార్ తెలంగాణ లా సెట్ కన్వీనర్ పాండురంగారెడ్డి, డైరెక్టర్ అడ్మిషన్ అడ్మినిస్ట్రేటివ్ కిషన్ గారిని ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమ నేతలు కరణ్, రత్నశేఖర్ రెడ్డి లతో కలిసి విన్నవించారు....ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రైవేట్ లా కాలేజీలలో విద్యార్థుల నుంచి అడ్మిషన్ ఫీజు, డొనేషన్ ఫీజ్, సెమిస్టర్ ఫీజులతో పాటు వివిధ పేర్లతో అదనపు ఫీజులు వసూలు చేస్తున్నారని, దీంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేసే కాలేజీలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. లా విద్యను అభ్యసించాలనే ఆశయంతో కాలేజీల్లో చేరుతున్న విద్యార్థులను అదనపు ఫీజుల పేరుతో ఇబ్బందులకు గురిచేయడం సరికాదని, విద్య అనేది వ్యాపార వస్తువుగా మారకూడదని స్పష్టం చేశారు. ప్రతి ప్రైవేట్ లా కాలేజీలో ఫీజుల వివరాలను పారదర్శకంగా ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని, అనధికారిక వసూళ్లను తక్షణమే నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించేందుకు యూనివర్సిటీ అధికారులు చొరవ తీసుకొని, ప్రైవేట్ లా కాలేజీల ఫీజుల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని నాయకులు డిమాండ్ చేశారు.....ఈ కార్యక్రమంలో అమర్ లాల్,శ్రీనాథ్ లు ఉన్నారు...

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551

మహాన్ న్యూస్

అజిత్ కుమార్ పంజా గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం

